రైళ్ల భద్రతను బలోపేతం చేసేందుకే స్పెషల్ డ్రైవ్

కడప : దక్షిణమధ్య రైల్వేలో రైళ్ల కార్యకలాపాల భద్రతను బలోపేతం చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. సోమవారం సికింద్రాబాద్‌లోని రైల్వే నిలయంలో ఏర్పాటు చేసిన వీడియోకాన్ఫరెన్సు ద్వారా ఆరు డివిజన్లకు సంబంధించిన డివిజనల్ రైల్వే మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల రైళ్ల భద్రతకు సంబంధించి ఫిబ్రవరి 19 నుంచి మార్చి 4 వరకు నిర్వహించిన కార్యక్రమాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ రైలు ప్రయాణంలో సురక్షితం కాని పరిస్థితులను నివారించడానికి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైళ్లను నడిపే సిబ్బంది తగిన సమాయానికి చేరుకునేలా అత్యాధునిక భద్రతా పరిజ్ఞానాకి సంబంధించిన పుస్తకాలు, పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఫ్యాసింజర్ రైళ్లు ఎప్పటికప్పుడు సమయ పాలన పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

చిత్రావతికి పర్యాటక సొబగులు

రూ.56 కోట్లతో సుందరీకరణ
త్వరలో టెండర్లు నిర్వహణ

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

గాలేరు-నగరి సుజల స్రవంతి పథకంలో అంతర్భాగమైన చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పైడిపాలెం ప్రాజెక్టుల సుందరీకరణకు మోక్షం లభించింది. ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రావతి రిజర్వాయర్‌లో పడవల విహారం వంటి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. చిత్రావతి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో పైడిపాలెం రిజర్వాయర్‌ను సైతం పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో నీటి పారుదలశాఖ కసరత్తు చేపట్టింది. జిల్లా నీటి పా రుదలశాఖ సూపరింటెండింగ్ ఇంజినీరింగ్ యంత్రాంగం చిత్రావతి రిజర్వాయర్ సుందరీకరణ నిమిత్తం రూ.14 కోట్లు, పైడిపాలెం రిజర్వాయర్ సుందరీకరణ నిమిత్తం రూ.42 కోట్లతో ప్రతిపాదనలు పంపించింది. ప్రభుత్వం స్పందించి తాజాగా జిఒను విడుదల చేసింది. జిల్లా నీటిపారుదలశాఖ త్వరలో టెండర్ల

నిర్వహణకు కసరత్తు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. సుందరీకరణ పనుల్లో భాగంగా పర్యాటకులను ఆకర్షించడంలో భాగంగా వారి సందర్శన నిమిత్తం రహదారులు, లైటింగ్ సిస్టమ్, గడ్డిపెంపకం అవసరమైన ప్రదేశాల్లో సేదతీరడానికి అవసరమైన భవన సముదాయం వంటి సదుపాయాలను ఏర్పాటు చేసే ఆలోచనల్లో ఉన్నట్లు తెలుస్తోంది.

వైసిపి ప్రభుత్వంలో బిసిలకు తీరని అన్యాయం

- అధికారంలోకొచ్చాక న్యాయం చేస్తాం
- కడప 'ఉక్కు'కు శంకుస్థాపనలతోనే సరిపెట్టారు
- యువగళం పాదయాత్రలో నారా లోకేష్

బిసిల ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న నారా లోకేష్

ప్రజాశక్తి-పీలేరు

వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని బిసిలకు తీరని అన్యాయం చేస్తోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర 36వ రోజుకు చేరుకుంది. సోమవారం వేపులబయలు నుంచి ప్రారంభమైన పాదయాత్ర అంకాళమ్మతల్లి దేవాలయం, శివాపురం, తిమ్మిరెడ్డిగారిపల్లి, కొర్లకుంట పట్టికాడ నుంచి కలికిరి మండలంలోని సత్యపురంలోకి ప్రవేశించింది. నగిరిపల్లి క్రాస్, కలికిరి ఇందిరమ్మ కాలనీ వరకూ పాదయాత్ర సాగింది. మండలంలోని వేపుల బైలు గ్రామ సమీపంలో కిషోర్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి మేరకు బిసి రాష్ట్ర కార్యదర్శి పురం రామ్మూర్తి, వసంతల రాజా అధ్యక్షతన యువ నేత నారా లోకేష్ బిసిలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ప్రభుత్వంలో బిసిలకు జగన్మోహన్‌రెడ్డి అన్యాయం చేశారన్నారు. బిసి కార్పొరేషన్ నిధులు పక్కదారి పట్టించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కరువు చేశారని మండిపడ్డారు. కార్పొరేషన్ కార్యాలయంలో చైర్మన్ కూర్చోడానికి కనీసం కుర్చీ కూడా లేదని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో బిసిలకు కేబినెట్ హోదా కల్పిస్తూ సముచిత స్థానం కల్పించామని గుర్తు చేశారు. తాము తిరిగి అధికారంలోకి వచ్చాక బిసిలకు కచ్చితంగా న్యాయం చేసే బాధ్యత తాను తీసుకొంటానని లోకేష్ బిసి సోదరులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు బిసి సంఘాల నాయకులు, ప్రజలు అడిగిన ప్రశ్నలకు లోకేష్ సంతృప్తికర సమాధానాలు ఇచ్చారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అనేక పరిశ్రమలు వచ్చాయన్నారు. గడచిన నాలుగేళ్లలో వైసిపి ప్రభుత్వం నిద్రమత్తులో జోగుతోందన్నారు. వైసిపి పాలనలో పెద్దఎత్తున పిపిఎలు రద్దు చేసి అనేక పరిశ్రమలను ఎపి నుంచి తరిమేశారని విమర్శించారు. జగన్ సిఎం అయ్యాక ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, లూలూ, హోలీటెక్, అమర్ రాజా, మెగాసీడ్ పార్క్, జాకీ, ఏషియన్ పేపర్ పల్ప్ కంపెనీలు పారిపోయాయన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య మూడు రెట్లు పెరిగి 13.5 శాతానికి పెరిగిందని చెప్పారు. గంజాయి సరఫరాలో మాత్రం ఎపి మొదటి స్థానంలో ఉందని తెలిపారు. కడప స్టీల్ ఫ్యాక్టరీకి ఇప్పటికే జగన్ పలుమార్లు శంకుస్థాపనలు చేశారనీ, పనులు ప్రారంభం కాలేదనీ, ఉపాధి అవకాశాలు ఎలా వస్తాయని మరో ప్రశ్నకు సమాధానం చెప్పారు. సరస్వతీ సిమెంట్స్ పేరుతో ప్రభుత్వం భూములు తీసుకుందనీ, నేటికీ పరిశ్రమ రాలేదన్నారు. 175 సీట్లు వస్తాయంటే జగన్ పరదాలు కట్టుకుని ఎందుకు దాక్కుని తిరుగుతున్నాడని, తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని బటన్ నొక్కడం ఎందుకు? జిఒ-1 ఎందుకు తెచ్చారని ప్రశ్నించారు. టిడిపి, జనసేన కలిసి పోటీచేస్తాయని మేం ఎక్కడైనా చెప్పామా? వాళ్లు మేం ఎక్కడ పోటీ చేయాలో నిర్ణయిస్తే మేం పోటీ చేయాలా? ఎన్నికల సమయంలో అప్పటి పరిస్థితులకు అనుగుణంగా మా రాజకీయ వ్యూహాన్ని అమలు చేస్తామని మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఎన్.అమర్నాథ్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ బాధ్యులు చల్లా రామచంద్రారెడ్డి, ధూళిపాళ్ల నరేంద్ర, ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి, బిసి నాయకులు పురం రామ్మూర్తి, వసంతాల రాజా, స్పోర్ట్స్ మల్లి ఇతర నాయకులు పాల్గొన్నారు.

మండలి ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

ఎన్నికల పరిశీలకులు డాక్టర్ పోలా భాస్కర్, ఎం.హరి జవహర్ లాల్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు

ప్రజాశక్తి - కడప

శాసనమండలి ఎన్నికలను ప్రశాంతంగా, పకడ్బందీగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు డాక్టర్ పోలా భాస్కర్, ఎం.హరి జవహర్‌లాల్ నోడల్ అధికారులను ఆదేశించారు. శాసన మండలి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సోమవారం కలెక్టరేట్‌లో ఎన్నికల పరిశీలకులు వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలు, జెసిలతో కలిసి నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లు వి.విజయ్ రామరాజు, గిరీషా పి.ఎస్. లతో పాటు ఎస్‌పిలు అన్బురాజన్, హర్షవర్ధన్‌రాజు, జెసి సాయికాంత్ వర్మ, రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, అన్నమయ్య డిఎఫ్ఓ వినోద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలవ్వాలని, జిల్లాల్లో ఇప్పటికే ప్రకటించిన పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ మెటీరియల్ చెక్ లిస్టు ఆధారంగా పోలింగ్‌కు రెండు రోజుల ముందే చేరుకొని ఏర్పాట్ల సరిచూసుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజు పోలీస్ భద్రత, ప్రిసైడింగ్ అధికారి డైరీ నిర్వహణ, ప్రశాంత పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుతో ఓటు హక్కు వినియోగం, సూక్ష్మ పరిశీలకుల నివేదిక, వెబ్ కాస్టింగ్ / వీడియో నిర్వహణ, పరిసరాల్లో ఎలక్షన్ కోడ్ అమలు, పోలింగ్ ముగింపు తర్వాత బ్యాలెట్ బాక్సుల భద్రత, ఓట్ల లెక్కింపు వంటి అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షించారు. స్థానిక పరిస్థితులను బట్టి ఎక్కడా ఎటువంటి సమస్య లేకుండా ఎన్నికలు జరిగేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అంతకు ముందు వైఎస్ఆర్ జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు పిపిటి ద్వారా వివరిస్తూ. ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాల మేరకు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలను విజవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లను ప్రణాళిక ప్రకారం సంసిద్ధం చేస్తున్నామన్నారు. ఎన్నికల విధుల్లో అనుభవం ఉన్న అధికారులతో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల విధులను చేపడుతున్నామన్నారు. ఇప్పటికే పీవోలు, ఏపీవోలకు, మైక్రో అబ్జర్వర్స్‌కు ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇచ్చామని చెప్పారు. జిల్లాలో ఇప్పటికే 131 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని ఎన్నికల నిర్వహణ సిబ్బందికి సంబంధించి 191 పీవోలు, 191 ఏపీవోలు, 393 ఓపీవోలను నియమించామని తెలిపారు. పోలింగ్ మెటీరియల్ కొనుగోలు ప్రక్రియ కూడా జరుగుతోందన్నారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్స్ ను సిద్ధం చేసుకున్నామన్నారు. జిల్లాలో 37 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను కూడా గుర్తించి అదనపు భద్రతా సిబ్బందిని సిద్ధం చేశామన్నారు. వెబ్ కాస్టింగ్ కోసం ఇంజినీరింగ్ విద్యార్థులను తీసుకున్నామని తెలిపారు. పోలింగ్ మెటీరియల్ రవాణా చేసేందుకు జిల్లాలో 21 రూట్లను ఎంపిక చేశామన్నారు. గట్టి పోలీసు బందోబస్తును సిద్ధం చేసుకున్నామని తెలిపారు. అనంతరం రెండు జిల్లాల నోడల్ అధికారులు వారు నిర్వర్తించే విధులను ఎన్నికల పరిశీలకులకు వివరించారు. సమీక్షా సమావేశంలో వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ఆర్డీవోలు, జెడ్పి సీఈవోలు, డిపివోలు, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

పని సర్దుబాటులో అక్రమాలను సరిచేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

కలెక్టరేట్ ఎఒకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఉపాధ్యాయుల పని సర్దుబాటులో చోటు చేసుకున్న అక్రమాలను సరిచే యడంతో పాటు, అక్రమా లపై ప్రశ్నించిన యుటిఎఫ్ నాయకులు తప్పుడు ఆరోపణలతో జారీ చేసిన షోకాజు నోటీసులను ఉపసంహరించుకోవాలని, అందుకు కారకులైన జిల్లా విద్యాశాఖాధికారిపై తగు చర్యలు తీసుకోవాలని ఫ్యాప్టో నాయకులు కోరారు. సోమవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి విజయకుమార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులను వేధించడం విద్యాశాఖాధికారులకు, ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. ఉపాధ్యాయుల పని సర్దు బాటులో నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి అక్రమాలకు పాల్పడ్డారని, దీంతో సీనియర్ ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పని సర్దుబాటు అక్రమాలపై ప్రశ్నించిన తప్పుడు ఆరోపణలతో సంఘ నాయకులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం దుర్మార్గమన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారనే సాకుచూపి కొందరు ఉపాధ్యాయ సంఘ నాయకులకు నోటీసులు ఇవ్వడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యాశా ఖాధి కారులు ఉపాధ్యాయులను వేధించడం మానుకొని ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. లోపాలను, అక్రమాలను సరి చేయకపోతే మార్చి 14 నుంచి ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో చైర్మన్ మాదన విజయ కుమార్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎస్. ఇలియాస్‌బాషా, ట్రెజరర్ మహబూబ్ బాషా, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.వెంకటసుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎస్.భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

పోరుమామిళ్ల టౌన్ : మండలంలోని గురప్పగారిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కీ.శే. నాగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి సతీమణి కీ. శే. వాణెమ్మ 8వ సంస్మరణ సందర్భంగా కుమారుడు అంబరీశ్వర్‌రెడ్డి కోడలు భాగ్యమ్మ సోమవారం ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. 63 మంది విద్యార్థులకు బహుమతులు అందించి, బాగా చదువుకోవాలని, విద్యలో బాగా రాగించాలని ప్రోత్సాహంగా బహుమతులు అందిస్తున్నట్లు తెలియజేశారు. ఆటలు పోటీలు ప్రధానోపాధ్యాయులు కుర్రా చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ డి. రమణయ్య, వైస్ చైర్మన్ జసింత విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. చెన్నయ్య షేక్ నాయబ్ రసూల్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించడం అభినందనీయం

ప్రజాశక్తి - కడప అర్బన్

గురుకుల్ విద్యాపీఠ్ విద్యార్థులు హాకీ, చెస్ క్రీడల్లో రాణించడం అభినందనీయమని ఎవిఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ వీరకుమారి, సీఈవో వివేకానంద పల్లవి పేర్కొన్నారు. సోమవారం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల హాకీ టోర్నమెంట్‌లో కడప జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. గురుకుల్ విద్యాపీఠ్ విద్యార్థులు హన్సిక, నిక్షిత విజేతలుగా నిలిచారని చెప్పారు. కడపలో నిర్వహించిన చెస్ టోర్నమెంటులో అండర్ 14 విభాగంలో టాప్ టెన్ కేటగిరీలో ఏడవ తరగతి చదువుతున్న పృథ్వీరాజ్ రెండు గోల్డ్ మెడల్స్ సాధించాలని పేర్కొన్నారు. విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిచంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు షబ్ ఏ బరాత్ పండుగ

ప్రజాశక్తి - కడప అర్బన్

పవిత్రమైన షబ్ ఏ బరాత్ (బడి రాత్) పండుగ ఈ నెల 7న నిర్వహిస్తామని ఆస్థాన ఏ హుస్సేనీయా పీఠాధిపతి, మస్జిద్ ఇమామ్ ఓ ఖతిబ్ హజరత్ మౌలానా సయ్యద్ షా మొహమ్మద్ షేఖ్జాద్ హుసేని సాహెబ్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న మస్జిదే రోషన్ మునవ్వర్‌లో రాత్రి 10 గంటలకు పండుగ నమాజ్ ఉంటుందని, అలాగే పండుగ విశిష్టత గురించి పలు సందేశాలు ఇచ్చి, ప్రత్యేక ప్రార్థనలు ఉంటాయని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు పండుగ చేసుకోవాలని తెలిపారు.

స్పందన సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

స్పందన అర్జీలను అధికారులు వెంటనే పరిష్కరించాలని కమిషనర్ జి. సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఆదేశించారు. సోమవారం స్పందన కార్యక్రమం నగరపాలక వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు. గత వారం వచ్చిన అర్జీల పరిష్కారణ వివరాలను శాఖాధిపతులు వారిగా పరిశీలించారు. అంగడి వీధిలో రోడ్డు వెడల్పు గందరగోళానికి తావు లేకుండా చూడాలని స్థానికులు కోరారు.

బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఈనెల 31 నుంచి ఏప్రిల్ 8 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో వివిధ విభాగాల మధ్య సమన్వయం కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని టిటిడి జెఇఒ వీరబ్రహ్మం విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. సోమవారం తిరుపతి టిటిడి పరిపాలన భవనంలో ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెఇఒ మాట్లాడుతూ ఏప్రిల్ 5న శ్రీ కోదండరామస్వామి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు ప్రారంభించాలన్నారు. భక్తుల సంఖ్యకు సరిపడా తాగునీరు, మజ్జిగ పంపిణీకి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. స్వామి వారి కల్యాణం అనంతరం ప్రతి భక్తుడికీ అక్షింతలు, కంకణాలు, పసుపు కుంకుమ అందేలా ఏర్పాట్లు చేపట్టాలని ఆలయ అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాల్లో నిర్వ హించే వాహనసేవల ముందు, కల్యాణవేదికపై అద్భుతమైన కళాప్రదర్శనలు ఏర్పా టు చేయాలని హెచ్‌డిపిపి అధికారులను ఆదేశించారు.ఆలయ పరిసర ప్రాంతాలతోపాటు కల్యాణవేదిక ప్రాంగణంలో అవసరమైనన్ని ఎల్ఇడి స్క్రీన్లు, గ్యాల రీల్లో కూర్చునే భక్తులకు ఎండవేడిమి నుంచి ఉపశమనం కల్పించేందుకు తగినన్ని కూలర్లు ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్లు, అన్నప్రసాదాల పంపిణీకి ప్రత్యేక కౌం టర్లు ఏర్పాటు కోసం వైఎస్ఆర్ జిల్లా అధికారులతో కలిసి ప్రణాళికలు రూపొ ందిం చాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాల పార్కింగ్ కోసం తగి నన్ని ప్రదేశాలు సిద్ధం చేయాలన్నారు. ప్రత్యేక వైద్య బృందాలు, ప్రథమ చికిత్స కేం ద్రాలు, మందులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. సమీక్షలో ఎస్‌విబిసి సిఇఒ షణ్ముక్‌కుమార్, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, సిఇఒ శేషశైలేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్‌బాబు, డిఎఫ్‌వో శ్రీనివాస్, అదనపు ఆరోగ్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

మొల్ల జయంతి పోస్టర్లు ఆవిష్కరణ

కడప : నగరంలోని వైసిపి జిల్లా అధ్యక్షులు తన క్యాంపు కార్యాలయంలో మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం అధ్యక్షులు హనుమంతరావు ఆధ్వర్యంలో మొల్లమాంబ సప్త శతాబ్ది సాహితీ జయంతి ఉత్సవాల పోస్టర్లను వైసిపి జిల్లా అధ్యక్షులు, కడప మేయర్ సురేష్‌బాబు సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయిబ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సిద్ధవటం యానదయ్య, నాయకులు కృష్ణవేణి, రామమోహన్‌రెడ్డి, మల్లికార్జున, కిరణ్ మాధవరెడ్డి పాల్గొన్నారు. **డిప్యూటీ సిఎంకు ఆహ్వానం**..ఈనెల 12న నిర్వహించబోయే మహా కవయిత్రి మొల్లమాంబ సాహితీ జయంతి సభకు హాజరు కావాలని కవయిత్రి మొల్ల సాహితీపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్, డాక్టర్ గానుగపెంట హనుమంతరావు కోరారు. సోమవారం ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ రెడ్డి, మేయర్ సురేష్ బాబు ను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మొల్ల ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరింపజేశారు.

9న వైవీయూ 17వ వ్యవస్థాపక దినోత్సవం

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం 17 వ వ్యవస్థాపక దినోత్సవం, కళాశాల ఉత్సవం ఈ నెల 9న ఉదయం 10:30 గంటలకు విశ్వవిద్యాలయంలోని డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం కేంద్ర గ్రంథాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విసి ఆచార్య జింక రంగ జనార్ధన అధ్యక్షతన నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథి, వ్యవస్థాపక దినోత్సవ ఉపన్యాసకులుగా గాదంకి అంతరిక్ష విభాగం జాతీయ వాతావరణ పరిశోధన ప్రయోగశాల సంచాలకులు అమిత్ కుమార్ పాత్రా హాజరవుతున్నారని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వై. పి. వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవానికి పాలక మండలి సభ్యులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థు లు హాజరుకావాలని తెలిపారు.

అభివృద్ధి పనులపై తీర్మానం

పోరుమామిళ్ల : పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పాలక మండలి సమావేశంలో పంచాయతీలో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులపై తీర్మానాలు చేశారు. సర్పంచ్ యనమల సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనుల్లో పుల్లివీడు నుంచి పోరుమామిళ్ల బంగ్లా సంపుకు నీటి సరఫరా చేసే పైపులు పగిలిపోవడంతో నీటి సమస్య రాకుండా బంగ్లావద్దే మంచినీటి బోరు వేయిస్తామన్నారు. మందబావి వద్ద ఉన్న పంచాయతీ రూములను రోడ్డు విస్తరణ పనుల్లో తొగిస్తామని చెప్పారు. అక్కడే ఉన్న పాఠశాల సమీపంలో బావి ఉండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటాయని, రూములను తొలగించి పంచాయతీ రూములను నిర్మిస్తే పంచాయతీ ఆదాయం పెరుగుతుందని చెప్పారు. డ్రెయినేజీ మరమ్మతుల పనుల నేపథ్యంలో 40 ఏళ్ల నుంచి ఉన్నపైప్‌లైన్ పగిలిపోవడంతో మూడు వీధుల ప్రజలకు ట్యాంకుల ద్వారా నీటిని అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తే పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇఒ సుబ్బారెడ్డి, సీనియర్ అసిస్టెంట్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి-కడప అర్బన్



క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ఎన్‌జిఒ నాయకులు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలను సోమవారం ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు ప్రారం భించారు. జియాన్ వ్యాయామ కళాశాలలో షాట్ పుట్ డిస్క్ త్రో, మ్యూజికల్ చేర్స్, రన్నింగ్ ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎపిఎన్‌జిఒ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి. రవికుమార్, కోశాధికారి నిత్య, జిల్లా జాయింట్ సెక్రటరీ రాజశేఖర్, జిల్లా మహిళా విభాగం చైర్మన్ శాంతమ్మ, కన్వీనర్ భారతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మల జ్యోతి, సిటీ చైర్మన్ గౌరి, కన్వీనర్ జోతి, పద్మజ, లలిత, పద్మావతి సిటీ అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి శైలేశ్వర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ పద్మనాభ రావ్, యన్.దేవదానం, జియోన్ కాలేజీ తిరుమలరావ్, మహిళా నాయకులు, భగీరధి ప్రసన్న, రాణి, లక్ష్మి,షాహిదాబేగం పాల్గొన్నారు.

వార్షికోత్సవంలో కళాశాల ఎమ్‌డి డాక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి

'సిఎస్ఐ' ప్రథమ వార్షికోత్సవం

ప్రజాశక్తి - కడప అర్బన్

నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలోని కళాశాల సిఎస్‌సి విభాగం ఆధ్వర్యంలో సిఎస్ఐ లోకల్ చాప్టర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కళాశాలలో ప్రథమ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ సిఎస్ఐ చాప్టర్ భారతదేశంలో ప్రముఖ ప్రొఫెషనల్ కంప్యూటర్స్ ఇన్ సొసైటీ విభాగమని పేర్కొన్నారు. గత ఏడాది ఫిబ్రవరి 25న సిఎస్‌సి, ఏఐ, ఎంఎల్ శాఖలతో 72వ శాఖను కళాశాలలో కొత్త అధ్యయనం ప్రారంభించామని పేర్కొన్నారు. తద్వారా సిఎస్ఐ విద్యార్థిని, విద్యార్థులకు కోడింగ్ కాంటెస్టులు, హ్యాక్తాన్లు, వర్క్‌షాపులు, గెస్ట్ ఉపన్యాసాలు, పేపర్, పోస్టల్ ప్రజెంటేషన్లు మొదలైన 18 రకాల ఈవెంట్లను ఒక ఏడాది పాటు కాలంలో నిర్వహించామని చెప్పారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశామని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని ప్రోత్సాహక ఈవెంట్లను నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులకు విలువలతో కూడిన సలహాలు, సందేహాలను, మార్గదర్శకాలను నివృత్తి చేశామని తెలిపారు. మొదటి వార్షికోత్సవం సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్లను అభినందించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. ఎస్. ఎస్. మూర్తి, సిఎస్సి విభాగాధిపతి డాక్టర్ వి. లోకేశ్వర్ రెడ్డి, కళాశాల అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ ప్రేమ్ కుమార్, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్లు శ్వేతా, శ్రీ రామ్, ప్రకాష్ రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

స్పందనలో ప్రజల నుంచి వినతులు స్వీకరణ

ప్రజాశక్తి - కడప

ప్రజా సమస్యల పరిష్కారార్థం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమం ద్వారా సోమవారం అధికారులు అర్జీలను స్వీకరించారు. కార్యక్రమానికి డిఆర్వో గంగాధర్ గౌడ్, డ్వామా, డిఆర్‌డిఎ పీడీలు యదుభూషన్‌రెడ్డి, ఆనంద్ నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నరసింహులు హాజరై ప్రజల నుంచి ఫిర్యా దులను స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కడప

కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీలో 30 రోజులపాటు, సెల్ ఫోన్స్ రిపేర్, సర్వీసింగ్‌లో 30 రోజులపాటు, సీసీటీవీ కెమెరా ఇన్‌స్టాలేషన్ సర్వీసింగ్ లో 13 రోజులపాటు ఇచ్చే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ డైరెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. 18-45 సంవత్సరాలలోపు వయసు కలిగిన గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువత పై తెలిపిన కోర్సులలో ఉచిత శిక్షణ పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈనెల 15 నుంచి ఉచిత శిక్షణ ప్రారంభం అవుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు 9440905478, 6302833546 ద్వారా సంప్రదించాలన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం : జడ్జి

కడప : చిన్న వయసు నుంచే పిల్లలు మహిళా చట్టాలపై అవగాహన కల్గి ఉండడం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత సూచించారు. అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా చట్టాలపై జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై మొదటగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మెయింటినెన్స్ చట్టాలు, గృహహింస, పౌర, క్రిమినల్ చట్టాలు, వరకట్న మరణం, యాసిడ్ దాడి, కిడ్నాప్, అపహరణ, అత్యాచారం, లైంగిక వేధింపులు, పోక్సో చట్టం వాటి గురించి వివరించారు. కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్‌లు, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అశ్విని, ఇంజినీరింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరవచ్చు

చెన్నూరు : విద్యార్థులు కష్టపడి చదవడం కన్నా , ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరవచ్చు అని వైసిపి మండల కన్వీనర్ జి.ఎన్. భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం శ్రీ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ సి. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జి.ఎన్. భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లను అలవర్చుకోవాలని తెలిపారు. దీంతో సమాజం పట్ల, ఎంత కొంత అవగాహన ఏర్పడుతుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో వేదాస్ పాఠశాల కరస్పాండెంట్ దిలీప్‌రెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి, ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుతో పాటు 2021- 22 సంవత్సరంలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

ఎన్‌సిఎ క్యాంపుకు ప్రణవ్‌రెడ్డి ఎంపిక

కడప : నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సిఎ) కోచింగ్ క్యాంపునకు కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన కుడిచేతి మీడియం ఫేస్ బౌలర్ అయిన బి. ప్రణవ్ రెడ్డి అండర్ -16 ఏజ్ విభాగంలో ఎంపిక అయ్యారు. ప్రణవ్ రెడ్డి ప్రతిభను గుర్తించిన ఆల్ ఇండియా జూనియర్ సెలక్షన్ కమిటీ వారు నేషనల్ క్రికెట్ అకాడమీ క్యాంపునకు ఎంపిక చేశారు. బెంగళూరులో ఏప్రిల్ 17 నుంచి మే 11 వరకు జరుగనున్న క్యాంపులో పాల్గొననున్నారు. ఎంపిక కావడం పట్ల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. భరత్ రెడ్డి, కార్యదర్శి ఏ. రెడ్డి ప్రసాద్, డిసిఒఎస్. కాజా మైనుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు.

డెంటల్ పీజీ విద్యార్థికి ప్రశంసా పత్రం

ప్రజాశక్తి -కడప సిటీ

కడప నగర శివార్లోని ప్రభుత్వ దంత వైద్య కళాశాలలోని చిన్న పిల్లల దంత వైద్య విభాగానికి చెందిన పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థి డాక్టర్ జోత్స్నకు సోమవారం ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ ప్రశంసా పత్రం అందజేశారు. ఫిబ్రవరి 24,25 తేదీల్లో చెన్నైలోని సహిత డెంటల్ కళాశాలలో నిర్వహించిన నేషనల్ (జాతీయ) కన్వెన్షన్‌లో బెస్ట్ పోస్టర్ అవార్డును జోత్స్న అందుకున్న నేపథ్యంలో ఆమెను అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. అభిన ందించిన వారిలో ప్రిన్సిపల్‌తోపాటు హెచ్ఒడి డాక్టర్ టి. కోటయ్య, డాక్టర్ లక్ష్మి ప్రసాద్, డాక్టర్ జయచంద్ర, డాక్టర్ దీపిక, డాక్టర్ అర్పిత, విద్యార్థులున్నారు.

ప్రశంసా పత్రం అందజేస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ

నాపరాయి గనులు, పరిశ్రమలు బంద్

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని గనులు, పరిశ్రమలు సోమవారం పూర్తిగా మూతపడ్డాయి. రాయల్టీ వసూలుకు సంబంధించి ప్రయివేటీకరణ చేయడంతో నాపరాయి పరిశ్రమల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని. ఈ నేపథ్యంలో పరిశ్రమల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యజమానులు అందరూ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో స్థానిక వైసిపి కార్యాలయంలో నాపరాయి పరిశ్రమల యజమానులు, రాయల్టీ వసూలు చేస్తున్న షిల్ సైడ్ ఫ్యూ ఎల్ఎల్‌పి సంస్థ ప్రతినిధులు సోమవారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో భేటీ అయ్యారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని, రెండు రోజులు సమయం కావాలని కోరారు. ఇందుకు యజమానులు అంగీకరించారు. సమస్యను పరిష్కరించని పక్షంలో ర్యాలీలు, ధర్నాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. నాపరాయి పరిశ్రమపై కొన్ని వేల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. నాప రాయి పరిశ్రమ యజమానులు పూర్తిగా రెండు రోజులు బంద్‌కు పిలుపునిచ్చారు.



సమావేశంలో ఎమ్మెల్యే, యజమానులు, సంస్థ ప్రతినిధులు

విద్యార్థులు మంచి గుర్తింపు తెచ్చుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కష్టపడి చదివి మంచి గుర్తింపు పొందాలని ఫర్టిలైజేషన్ షాపు యజమాని ఐసిరెడ్డి సాంబ శివారెడ్డి చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ సతీష్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం మండలంలోని తాళ్లపల్లె ప్రాథమిక పాఠశాలలో బిఎస్ఆర్ ఫర్టిలైజేషన్ షాపు ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబశివారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సేవ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రణాళికబద్ధంగా చదవాలని విద్యార్థులను కోరారు. ప్రాథమిక దశలోనే ప్రతి విద్యార్థి ఒక లక్ష్యమనేది పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంకిరెడ్డి, ఉపాధ్యాయులు ఆనందరెడ్డి, ఉమా మహేశ్వరదేవి, చంద్రకళ, సుబ్బరామయ్య, రమణారెడ్డి, బాబురెడ్డి పాల్గొన్నారు.

కేతవరంలో అన్నదానం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని కేతవరం గ్రామంలో భైరవస్వామి దేవాలయంలో శివరాత్రి పండగ ముగిసి 16 రోజులు పూర్తయిన సందర్భంగా సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో మహిళలు కోలాటం ప్రదర్శించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు అన్నదానం చేశారు. భైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కేతవరం, లక్ష్మీపేట, వీరభద్రాపురం గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

11న లివర్ బాధితులకు ప్రత్యేక వైద్యశిబిరం

- కొవ్వూరు రమేష్‌రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఈనెల 11న స్థానిక ఐఎంఎ భవన్‌లో లివర్ బాధితులకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని పారిశ్రామికవేత్త కొవ్వూరు రమేష్‌రెడ్డి తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ తనకు 2003 మార్చి 11న హైదరాబాద్ అపోలోలో బ్రెయిన్ డెడ్ అయిన స్వప్న అనే వరంగల్‌కు చెందిన ఆమె లివర్‌ను తనకు ఉపయోగించి ప్రాణదానం చేశారని తెలిపారు. ఆ అమ్మాయి పేరున ప్రతి ఏటా అన్నదానం, ఉచిత వైద్యశిబిరం, కుట్టుమిషన్ల పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా ఉచిత వైద్యశిబిరంలో రిజిస్ట్రేషన్, మందులు, పరీక్షలు ఉచితంగానే నిర్వహించనున్నట్లు వివరించారు. సికింద్రాబాద్‌కు చెందిన యశోద ఆసుపత్రి, స్థానిక భావన ఆసుపత్రి వైద్యులు ధర్మేంద్ర గపూర్, వైద్య భార్గవ్, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, హరిప్రియ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లాయర్ కిషోర్‌కుమార్ తెలిపారు. స్థానిక జెఎన్‌టియు కళాశాలలో సోమవారం ఆయన విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.

ఘనంగా సతీష్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలో శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను సోమవారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆయన ఇంటి వద్ద నిర్వహించిన వేడుకల్లో సతీష్‌రెడ్డి కేక్ కట్ చేశారు. పులివెందుల నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఉన్న అభిమానులు భారీ ఎత్తున వచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలతో సత్కరించారు. శాంతికి చిహ్నమైన పావురాలను సతీష్‌రెడ్డితోపాటు ఆయన సోదరుడు మాజీ సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి విడిచి పెట్టారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ సతీష్‌రెడ్డి అభినందనలు చెప్పారు.



సతీష్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

క్రైం కార్నర్

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

బోల్తా పడిన టిప్పర్

ప్రజాశక్తి - వల్లూరు

కడప-తాడిపత్రి జాతీయ రహదారి గోటూరు సమీపంలో సోమవారం టిప్పర్, ద్విచక్ర వాహన ఢీకొనడంతో బాబావలి అనే వ్యక్తికి గాయాలయ్యాయి. ఎర్రగుంట్ల నుంచి కడపకు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని కడప నుంచి ఎర్రగుంట్ల వైపు పోతున్న టిప్పర్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన బాబావలిని 108 వాహనం ద్వారా కడప రిమ్స్ తరలించారు. ఎస్ఐ విష్ణువర్ధన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లింగాల : పులివెందుల-అనంతపూర్ రహదారిపై ఇప్పట్ల గ్రామ సమీపాన సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హుస్సేన్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన హుస్సేన్ సొంత పని మీద పార్లపల్లి గ్రామానికి వెళ్లి, అనంతరం అక్కడ పని ముగించుకుని పులివెందులకు వస్తుండగా ఇప్పట్ల బాలయోగి పాఠశాల వద్ద కుక్క రావడంతో దాన్ని తప్పించిబోయి అదపుతప్పి పక్కకు పడిపోయాడు. తలకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108లో పులివెందుల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

ముద్దనూరులో ప్రచారం చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రజా సమస్యల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న ఉద్యమ అభ్యర్థులకు ఓటు వేసి చట్ట సభలకు పంపుదామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, సిఐటియు జిల్లా నాయకురాలు రాజమణి, ఎస్ఎఫ్ఐ ముద్దనూరు మండల నాయకులు నవీన్ పిలుపునిచ్చారు. ముద్దనూరులో సోమవారం ప్రజా సంఘాల అధ్వర్యంలో ప్రభుత్వ, ప్రయివేటు ఉపాధ్యాయులు, ప్రభుత్వ కార్యాలయాలకు తిరిగి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ బలపరుస్తున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : శాసన మండలి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సోమవారం మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో, పట్టణంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విస్తృంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పి.నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి గెలిపించాలన్నారు. విలువలకు కట్టుబడి పిడిఎఫ్ ఉమ్మడి రాష్ట్ర కాలంలో పని చేస్తున్నారన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ డాక్టర్ కె.నాగేశ్వర్ తమ సంఘం గౌరవాధ్యక్షులుగా సేవలందించారన్నారు. పీపుల్స్ డెమోక్రటిక్ (పిడిఎఫ్) అభ్యర్థులుగా పోటీలో ఉన్న వారికి జెఎసి సంపూర్ణ మద్దతు తెలుపు తోందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎద్దు రాహు ల్, మండల కార్యదర్శి ఎర్రంపల్లి అజయ్, సహాయ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

బి.మఠంలో ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయాలి : ఎంపీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే బాధ్యత గృహ సారథులదేనని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. స్థానిక హనుమాన్ జంక్షన్‌లో ఉన్న మధురెడ్డి కళ్యాణమండపంలో చక్రాయపేట, వేంపల్లె మండలాల గ్రామ సచివాలయాల కన్వీనర్లుకు, గృహసారథులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో వైసిపి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు గృహ సారథులే స్టార్ క్యాంపియన్లుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలన్నీ సిఎం జగన్ అమలు చేశారన్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన హామీలను ప్రజలకు వివరించాలన్నారు. టిడిపి అనుకూల మీడియా అబద్దాలు చెబుతోందన్నారు. వాటిని తిప్పి కొట్టాలన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన మంచి పనులతోపాటు సిఎం జగన్ చేస్తున్న వాటిని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పులివెందులకు కృష్ణ నీరు రావడం అంటే దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి, సిఎం జగన్‌రెడ్డి చలవే అన్నారు. పులివెందుల తాలుకాలోని అన్ని మండలాలకు సాగు, తాగు నీరు ఇబ్బందుల్లేకుండా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. సిఎంగా జగన్ బాధ్యతలు చేపట్టడంతో జిఎన్ఎస్ఎస్ పనులు కూడా పూర్తవుతున్నాయన్నారు. వేంపల్లెలో రోడ్డు విస్తరణ, అండర్ డ్రయినేజీ పనులు జరుగుతున్నట్లు చెప్పారు. ఈ ఏడాది చివరకు పెండింగ్ రోడ్లు, ఉర్దూ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల పనులతోపాటు ఆయా అభివృద్ధి పనులు పూర్తవుతాయని వివరించారు. చక్రాయపేట మండలంలోని కాలేటి వాగు పనులు కూడా పూర్తవుతున్నట్లు తెలిపారు. సిఎం జగన్‌కు ప్రజలందరూ పూర్తి మద్దతు ఇవ్వాలని ఎంపీ కోరారు. వైసిపి ప్రభుత్వం మాట ఇస్తే దాన్ని నిలబెట్టుకుంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచు రాచినేని శ్రీనివాసులు, వేంపల్లె, చక్రాయపేట జడ్‌పిటిసిలు రవికుమార్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, ఎంపిపిలు లక్ష్మిగాయత్రి, మాధవి బాలకృష్ణ, ఎపిఐఐసి డైరెక్టర్ చంద్రఓబుల్‌రెడ్డి, సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్‌వలి, టూరిజం శాఖ డైరెక్టర్ బెల్లం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, హజ్ హౌస్ డైరెక్టర్ మునీర్, కదిరి వైసిపి నాయకుడు పూల శ్రీనివాసరెడ్డి, గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు రవిశంకర్ గౌడ్, కృష్ణయ్య, గంగరాజు, అసనయ్య, నిసార్, మటన్ బాబా, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజల ఆస్తులను తెగనమ్ముతున్నారు : కాంగ్రెస్

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు

దేశాభివృద్ధికి ఉపయోగపడుతున్న ఎల్ఐసిని మోడీ కబంద హస్తాల నుండి కాపాడుకుంటామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు తెలిపారు. ప్రధాని మోడీ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సోమవారం స్థానిక ఎల్ఐసి కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా నీలి శ్రీనివాసరావు మాట్లాడతూ తన జిమ్మిక్కులతో నిర్మించుకున్న అదానీ సామ్రాజ్యం మునిగిపోయే నావలాగా తయారైందన్నారు. ఈ కంపెనీ షేర్లు రూ.80వేల కోట్ల నుండి రూ.25వేల కోట్లకు పడిపోయాయని తెలిపారు. ఎల్ఐసి నుండి అదానీ పెట్టుబడులు ఉపసంహరించుకోవాలని కోరారు. ఎల్ఐసిని ముంచాలని మోడీ ఉద్దేశంగా ఉందన్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి నజీర్ మాట్లాడుతూ ప్రధాని మోడీ పాలన అచ్చేదిన్ పోయి సచ్చేదిన్ వచ్చేలాగున ఉందన్నారు. గత తొమ్మిదేళ్లుగా దేశంలోని ప్రజల ఆస్తులను తెగనమ్ముతున్నారన్నారు. ప్రజల మేలు కోసం కాంగ్రెస్ పార్టీ ఆస్తులను నిర్మిస్తే, బిజెపి వాటిని తన మిత్రుల కోసం అమ్ముకుంటోందని విమర్శించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు జిలాన్ మాట్లాడుతూ దేశంలో గుజరాత్ రాష్ట్రం ప్రాముఖ్యతను సంతరించుకుందని, ఆ రాష్ట్రంలో ఇద్దరు దేశాన్ని అమ్మేవారుంటే.. ఇద్దరు దేశాన్ని కొనేవారున్నారని మోడీ, అమిత్‌షా, అంబాని, అదానిలను ఉద్దేశించి అన్నారు. ఇవిఎం లేకుండా ఎన్నికల ప్రక్రియను కొనసాగించాలన్నారు. అగ్రరాజ్యంగా పిలుచుకునే సాంకేతికంగా ముందుండే అమెరికాలో ఇప్పటికీ బ్యాలెట్ పేపర్‌తోనే ఎన్నికలు జరుగుతున్నాయని, అలాగే మన దేశంలో కూడా నిర్వహించాలన్నారు. అంబానీ చెప్పినట్లుగా ఇవిఎంలు పని చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలాదేవి, సుధాకర్, ప్రసాద్, వెంకటలక్షుమ్మ, సత్యం పాల్గొన్నారు.

ఎల్ఐసి కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తాం

- మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీ పార్కులోని గౌరు తిరుపతిరెడ్డి గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తామని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు. న్యాయవాది స్వర్గీయ ఉదయ్‌కుమార్ సతీమణి సరోజ ఉదయ్‌కుమార్ పాఠకులకు ఉపయోగపడే పుస్తకాలను, బీరువాను వితరణ చేసినందుకు సోమవారం ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం కోరికమేరకు గేటు, గ్రంథాలయ బోర్డు, పాఠకుల సౌకర్యార్థం పనివేళలు ఉదయం 8నుంచి 11గంటల వరకు, సాయంత్రం 4నుంచి 7గంటల వరకు మారుస్తామన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ రంగస్వామి, స్పెషల్ ఆఫీసర్ సుభాషిణి, సాధు గోపాలకృష్ణ, డాక్టర్ లక్ష్మి, చిన్నకళావతి, ఆరవేటి చంద్రశేఖర్, కాశీవరపు వెంకటసుబ్బయ్య, శాంతి పాల్గొన్నారు.

పోలవరం పూర్తి.. కాంగ్రెస్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి - వేంపల్లె

గత తొమ్మిదేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఉంటే పోలవరం ఎప్పుడో పూర్తి అయి ఉండేదని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి తెలిపారు. స్థానికంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలవరానికి బిజెపి శని గ్రహంలా, వైసిపి, టిడిపి రాహుకేతువులుగా దాపురించాయని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక అన్నారు. విభజన చట్టంలోని సెక్షన్ 90 ప్రకారం పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన బాధ్యతల నుండి పారిపోయిందన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలైన వైసిపి, టిడిపి అధికారంలో ఉన్నంత కాలం పోలవరం పూర్తి కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పోలవరం పూర్తవుతుందన్నారు. ఈ వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ వ్యవస్థీకరణ ద్వారా జాతీయహోదా కల్పించినట్లు చెప్పారు. 7.20 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు, 10.13 లక్షల ఎకరాల స్థిరీకరణకు సాగు నీరు అంది ఉండేదన్నారు. 540 గ్రామాలకు, విశాఖపట్నం నగరానికి తాగునీరు, విశాఖ ఉక్కు కర్మాగారానికి పారిశ్రామిక నీరు అందేదని తులసిరెడ్డి తెలిపారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 13న నిర్వహిస్తున్న సందర్భంగా సోమవారం పోలీసు ఫ్లయింగ్ స్క్వాగ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. పట్టణంలో విస్తృత తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా పట్టణంలోనికి ప్రవేశించే అన్ని ప్రధాన రహదారుల్లో ప్రయాణించే వాహనాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ చంద్రా రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీస్ సిబ్బంది

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India)

ఎల్ఐసి డిఓ శాఖ

డోర్‌నెం. 1-1993, ఎల్ఐసి డివిజినల్ ఆఫీస్, కాలేజ్ రోడ్డు, న్యూ కలెక్టరేట్ వైఎస్ఆర్ కడప-516004, ఎ.పి. సంప్రదించవలసినది : 8928623217

టు

1) శ్రీమతి. బోడెద్దుల రంగమ్మ (రుణగ్రహీత), భర్త. శ్రీ.నాగరాజు, హౌ.నం.8/373-5, చంద్రమౌళీ నగర్, ఎన్‌టిఆర్ నగర్, ఆర్ఐఎమ్ఎస్ రోడ్డు, కడప-516004.

2) శ్రీ. బోడెద్దుల నాగరాజు (సహ దరఖాస్తుదారు), హౌ.నం.8/373-5, చంద్రమౌళీ నగర్, ఎన్‌టిఆర్ నగర్, ఆర్ఐఎమ్ఎస్ రోడ్డు, కడప-516004.

3) శ్రీ. మీనుగొల్ల రామాంజనేయులు (హామీదారులు), హౌ.నం.8/373-57-1, చంద్రమౌళీ నగర్, ఎన్‌టిఆర్ నగర్, కడప-516004.

డియర్ సర్,

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క యు/ఎస్ 13(2) తేది 20.02.2023న శంకరాపురం శాఖ/అధీకృత అధికారి అయిన నా ద్వారా మీ లోన్ ఎకౌంట్/లలో ఉన్న బకాయి తిరిగి చెల్లించడానికి మా వద్ద ఉన్న చివరిగా తెలిసిన చిరునామాకి మీకు నోటీసు జారీ చేయడమైనది. అందువల్ల పేర్కొన్న డిమాండ్ నోటీసులోని విషయాలను ఈ వార్తా పత్రికలో ప్రచురించడం జరిగింది.

మీరు పొందే క్రెడిట్ సౌకర్యాలు/లోను సౌకర్యాలు 15/02/2023న ఎన్‌పిఎగా వర్గీకరించబడ్డాయి. మీరు సౌకర్యాలను పొందుతున్నప్పుడు రుణ పత్రాలను అమలు చేశారు మరియు బ్యాంకుకు అనుకూలంగా సెక్యూర్డ్ ఇంట్రెస్ట్‌ని సృష్టించారు.

క్రెడిట్ సౌకర్యాలు మరియు సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.:

1. బిజినెస్ ఎంటర్‌ప్రైజెస్ లోన్ (బిఇఎన్ఇఐ)- రూ.3,27,110.85/- 15.02.2023 నాటికి తదుపరి ఖర్చు/దానిపై వడ్డీ.

సెక్యూర్డ్ అసెట్: కడప, చంద్రమౌళీ నగర్, ఎస్‌వై. నం.908/1బి, 908/1సి, 908/1డి లో డో.నం.43/373-8-5 (కొత్త) వద్ద ఉన్న రెసిడెన్షియల్ సైట్ యొక్క మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ శ్రీమతి. బి.రంగమ్మ పేరు మీద ఉన్న సైట్ తో భవనం కొలిచే 68.00 చ.గజాలు. మరియు హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: శ్రీ. బండి జకరయ్య యొక్క ఇల్లు (డో.నం.8/373-6), దక్షిణం: శ్రీ. ఎమ్. రామాంజనేయులు యొక్క ఇల్లు (డో.నం.43/373-8-5-2)

అందువలన, పైన పేర్కొన్న నోటీసు ప్రకారం మీరు, రుణగ్రహీతగా నం.1, మరియు మీరు, హామీదారులుగా నం.2 మరియు 3, పైన పేర్కొన్న మొత్తం రూ.3,27,110.85/- ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోపు తదుపరి వడ్డీ మరియు దానిపై ఛార్జీలతో చెల్లించాలని నోటీసు ఇవ్వడమైనది. విఫలమైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) కింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందచేయబడిన అన్నీ లేదా ఏదైనా హక్కులను ఉపయోగించుకోడానికి అర్హులు. సెక్షన్ 13(13) యొక్క నిబంధనల ప్రకారం బ్యాంక్ ముందస్తు అనుమతి లేకుండా నోటీసు అందిన తేదీ నుండి మీరు పైన పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను బదిలీ చేయకూడదు. సెక్యూర్డ్ అసెట్స్‌ను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను దయచేసి గమనించండి.

మీ విధేయులు

తేది: 06.03.2023 **సం/- అధీకృత అధికారి**

వెలుగులోకి వినాయకుడి విగ్రహం

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు మండలం ఉత్సలవరం గ్రామంలో 16వ శతాబ్దం నాటి వినాయకుడి విగ్రహం గుర్తించినట్లు చరిత్ర పరిశోధకులు, రచయిత బొమ్మిశెట్టి రమేష్ సోమ వారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విగ్రహం పుట్టా రామకృష్ణ, శీను పశువుల జాగాలో ఉండ గా గుర్తించామన్నారు. 16వ శతాబ్దంలో దేదీప్యమానంగా వినాయకుడి ఆల యం వెలుగినట్లు తెలుస్తోందన్నారు. కాలక్రమేణా ఈ దేవాలయం శిధి లావస్థకు చేరి వినాయకుడి ప్రతిమ కొంత వరకు మాత్రమే కనబడుతూ వచ్చిందన్నారు. గుప్త నిధుల కోసం తవ్వడంతో వినాయకుడి విగ్రహం పూర్తి గా పైకి కనబడుతోందని తెలిపారు. ఈ విగ్రహంలో ఎడమ చేతిలో శంఖం, కుడి చేతిలో డమరుకం ఉన్నట్లు రమేష్ వివరించారు. విగ్రహం గురించి గ్రామస్తుడు కత్తి మధుసూదన్‌రెడ్డి తనకు చెప్పడంతో విగ్రహాన్ని పరి శీలించానని బొమ్మిశెట్టి రమేష్ చెప్పారు. మైసూర్ పురావస్తు శాఖ డైరెక్టర్ మునిరత్నంరెడ్డికి విగ్రహం గురించి చెప్పానని రమేష్ తెలిపారు. దీంతో డైరె క్టర్ నిశితంగా పరిశీలించి ఇది 16వ శతాబ్దందని తేల్చారని వివరించారు.

రూ.50 వేలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు పట్టణ పరిధిలోని వైసిపి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ లోక రవి సోదరుడు సురేష్ గుండెపోటుతో మరణించడంతో, ఆ కుటుంబం ఆధారాన్ని కోల్పోయింది. విషయం తెలుసుకున్న వైసిపి రాష్ట్ర యువ సేవాదల్ నాయకులు రాచమల్లు రవిశంకర్‌రెడ్డి సోమవారం రూ.50వేలు ఆర్థికసాయం అందజేశారు. లోకా రవి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని రవిశంకర్‌రెడ్డి హామీ ఇచ్చారు.

ఆర్థికసాయం అందజేస్తున్న రాచమల్లు రవిశంకర్‌రెడ్డి

జామియా మసీదుకు తాత్కాలిక కమిటీ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ముస్లింల పెద్దల పండుగ సందర్భంగా మంగళవారం, ఈ నెల 22న ప్రారంభం కానున్న రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జామియా మసీదుకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ మసీదులో మౌలిక వసతుల కల్పనకు, వజూ, నీటి సౌకర్యాలకు, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి, ముస్లిం శ్మశాన వాటికలో విద్యుత్‌లైట్ల ఏర్పాటుకు, శుభ్రం చేసేందుకు కమిటీ చర్యలు తీసుకుంటుందన్నారు. పక్కా కమిటీని ఏర్పాటు చేసే వరకు తాత్కాలిక కమిటీ పని చేస్తుందన్నారు. కరీముల్లా, హాజీపీరాన్, ఫిరోజ్, అహ్మద్‌హుసేన్, అస్లం, మున్నాతో కలిపి 23మందితో కమిటీని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు.

మహిళలకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల జెఎన్‌టియు కళాశాలలో సి.ఎస్.ఇ డిపార్ట్మెంట్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వసుంధర మహిళల సాధికారత ఆవశ్యకత గురించి వివరించారు. మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అతిథులుగా మహిళా డాక్టర్లు డాక్టర్ శాంతిశ్రీ, డాక్టర్ లక్ష్మీప్రియ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సమస్యలు, వాటి కోసం తీసుకో వాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి సి.ఎస్.ఇ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.జెస్సికా సరిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నరేంద్ర శర్మకు ఘన సన్మానం

ప్రజాశక్తి - చాపాడు

అల్లాడుపల్లె దేవళాలులో వేద పండితులుగా ఉన్న వెలుతుర్ల నరేంద్రశర్మను సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సర్ సివి రామన్ అకాడమీ సేవా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో రుద్రాక్ష వైభవ ఆధ్యాత్మిక పీఠం వారు ఉగాది మహోత్సవ సంబరాల సందర్భంగా నరేంద్రశర్మ సామవేదానికి చేస్తున్న సేవకుగాను సువర్ణ కంకణంతోపాటు సామవేద శిఖామణి బిరుదునిచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు, అర్చకులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జిటి వెంకటసుబ్బారెడ్డి, ఇఒ శ్రీనివాసులు పాల్గొన్నారు.

నరేంద్రశర్మను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India)

ఎల్ఐసి డిఓ శాఖ

గ్రౌండ్ ఫ్లోర్, కమర్షియల్ భవనం, డో.నం.41/1454-2, శంకరాపురం, వైఎస్ఆర్ కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్-516002. సంప్రదించవలసినది : 8369640750

టు

1) శ్రీ. కొమ్మడి లక్ష్మయ్య (రుణగ్రహీత), తండ్రి. కొమ్మడి రమణ, ఫ్లాట్ నం.503, గణపతి ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, పరమేశ్వర స్కూల్ లైన్, రామరాజుపల్లె, కడప-516001.

2) శ్రీ. ఎస్.వరదారెడ్డి (హామీదారులు), తండ్రి. వరదారెడ్డి, హౌ.నం.6/170, అప్పర్‌స్టేర్స్, యశోధ నర్సింగ్ హోమ్ వీధి, శంకరాపురం, కడప-516001.

డియర్ సర్,

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క యు/ఎస్ 13(2) తేది 20.02.2023న శంకరాపురం శాఖ/అధీకృత అధికారి అయిన నా ద్వారా మీ లోన్ ఎకౌంట్/లలో ఉన్న బకాయి తిరిగి చెల్లించడానికి మా వద్ద ఉన్న చివరిగా తెలిసిన చిరునామాకి మీకు నోటీసు జారీ చేయడమైనది. అందువల్ల పేర్కొన్న డిమాండ్ నోటీసులోని విషయాలను ఈ వార్తా పత్రికలో ప్రచురించడం జరిగింది.

మీరు పొందే క్రెడిట్ సౌకర్యాలు/లోను సౌకర్యాలు 29.01.2023న ఎన్‌పిఎగా వర్గీకరించబడ్డాయి. మీరు సౌకర్యాలను పొందుతున్నప్పుడు రుణ పత్రాలను అమలు చేశారు మరియు బ్యాంకుకు అనుకూలంగా సెక్యూర్డ్ ఇంట్రెస్ట్‌ని సృష్టించారు.

క్రెడిట్ సౌకర్యాలు మరియు సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.:

సౌకర్యం యొక్క రకం	**యూనియన్ తనఖా లోను**
29/01/2023 నాటికి బకాయి మొత్తం	+4,93,964.31/- తదుపరి ఖర్చు/వడ్డీ 13 శాతం మరియు పానల్ వడ్డీ 2శాతం

సెక్యూర్డ్ అసెట్: కడప-516004, ఎర్రముక్కపల్లి, గాంధీనగర్, డివిజన్ నం.612/1, 624/1, డో.నం.1/1785-1 వద్ద ఉన్న మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ రెసిడెన్షియల్ స్థలం తో కొమ్మది లక్ష్మయ్య పేరు మీద ఉన్న జి+1 అంతస్తు భవనం కొలిచే 56.83 చ.గజాలు. (వాల్యూయేషన్ రిపోర్టు ప్రకారం) లేదా 58.10 చ.గజాలు. (డీడ్ ప్రకారం) మరియు హద్దులు: తూర్పు: అగ్రి కెనాల్ మరియు శ్రీ.జయప్రకాష్‌కు చెందిన స్థలం, పడమర: శ్రీ. కె.శివరామిరెడ్డి కి విక్రయించిన ఇల్లు (డో.నం.1/1785-2), ఉత్తరం: శ్రీ. జయప్రకాష్‌కి చెందిన స్థలం, దక్షిణం: 10' అడుగుల వెడల్పు రోడ్డు.

అందువలన, పైన పేర్కొన్న నోటీసు ప్రకారం మీరు, రుణగ్రహీతగా నం.1, మరియు మీరు, హామీదారులుగా నం.2 మరియు 3, పైన పేర్కొన్న మొత్తం రూ.4,93,964.31/- ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోపు తదుపరి వడ్డీ మరియు దానిపై ఛార్జీలతో చెల్లించాలని నోటీసు ఇవ్వడమైనది. విఫలమైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) కింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందచేయబడిన అన్నీ లేదా ఏదైనా హక్కులను ఉపయోగించుకోడానికి అర్హులు. సెక్షన్ 13(13) యొక్క నిబంధనల ప్రకారం బ్యాంక్ ముందస్తు అనుమతి లేకుండా నోటీసు అందిన తేదీ నుండి మీరు పైన పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను బదిలీ చేయకూడదు. సెక్యూర్డ్ అసెట్స్‌ను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను దయచేసి గమనించండి.

మీ విధేయులు

తేది: 06.03.2023 **సం/- అధీకృత అధికారి**